విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 7_50	రు. 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 76901 ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

చదవండి! కొత్తబాట రాజకీయ వార పత్రిక విడి ప్రతి 50 పైసలు

సంపుటి 25 సంచిక 246 | విజయవాడ 23—12—75 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

ఇవీలోకం

ఈ కుర్రాళ్ళి జుట్టుమీద పన్నేస్తేఎట్లాగుంటుందంటారూ?

పల్లెపట్టులలో నూతనోత్సాహాన్ని రేకెత్తించిన యువ కమ్యూనిస్టుల ప్రచార యాత్ర

నర్సరావుపేట తాలూకాలో 20 గ్రామాల్లో 10 వేల మందికి పార్టీ సందేశం

నర్సరావుపేట, డిసెంబరు 22

భారత కమ్యూనిస్టుపార్టీ వజ్రోత్సవాల సందర్భంగా 20 గ్రామాలలో 10 వేల మంది ప్రజలకు నర్సరావుపేట యువ కమ్యూనిస్టుల సైకిల్ యాత్రబృందం భారత కమ్యూనిస్టుపార్టీ సందేశాన్ని అందించింది.

గ్రామాలలో ప్రజలు చూపించిన ఆదరణ అనూహ్యమైనదంటే—ఎన్నడూపొందనిఒక నూతనఅనుభూతిని యాత్రాదళంలోపాల్గొన్న యువ కమ్యూనిస్టులు పొందారు

ముమ్మరంగా జరుగుతున్న వరికోతలు, కుప్పల నూర్పిళ్ళతో పొలాలలో ఎటి చేసుకుంటున్న వ్యవసాయ కార్మికులు, రైతులు తమ చెప్పారు. తర్వాత పూర్తిగాంపుగా వెళ్ళి పైకిళ్ళపై అరుణ పతాకాలు ధరించినవ్యవసాయకార్మిక పల్లెలో గ్రామ లైబ్రరివద్ద యువ కమ్యూనిస్టులు వర్తుంపు చేసిన ఎనులు వదిలిచెనివచ్చి వారికిస్వాగతంచెప్పి, తమ గ్రామాలకి తీసుకువెళ్ళి అరుణ పతాకాలను ఎగురవేయించారు

ఆదివారం ఉదయం 8 గంటలకు ఏరియా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు శ్రీ వై. చెంచయ్య నాయకత్వాన నర్సరావుపేటనుండి దళం బయలుదేరింది

అల్లూరివారిపాలెం మీదుగా ఇక్కుర్తి చేరుకోగానే గ్రామ పార్టీ శాఖ కార్యదర్శి శ్రీ దత్తులూరి సాంబశివరావు నాయకత్వాన వ్యవసాయ కార్మికులు, పేదరైతులు స్వాగతం చెప్పారు. తర్వాత పూర్తిగాంపుగా వెళ్ళి ఎర్రజండాలను ఎగురవేశారు. అక్కడి నుండి అన్నవరం గ్రామంలో ప్రచారం చేసుకుంటూ ముత్తవల్లి చేరుకున్నారు.

పూట వెలుతురనే వందలాది మంది వ్యవసాయకార్మికులు పార్టీ కార్యకర్తలు స్వాగతం చెప్పారు వ్యవసాయకార్మిక పల్లెలో జెండాను ఎగురవేసి పూర్తిగాంపుగా వెళ్ళి గ్రామసెంటర్‌లో మరోజెండా ఎగురవేశారు. అక్కడినుండి బయలుదేరి విన్నర్లి గ్రామంలో మరోజండా ఎగురవేసినమ్మట పాలెం చేరుకోగానే వ్యవసాయ కార్మికులు, రైతులు శ్రీ బిక్షపరెడ్డి నాయకత్వాన

(మిగతా 4 వ పేజీలో)

22న జాతీయ పతాక దినోత్సవంలో, రాష్ట్రపతి నుండి రు 5 వేలు బహుమతి నందుకుంటున్న ఉత్తమ బాల నటుడు చిరంజీవి కుషాల్ చక్రవర్తి (సోనారీ కెల్లా చిత్రంలో పాత్రధారి)

వేజండ్లలో వ్యవసాయ కార్మికులపై అగ్రవర్ణాల దౌర్జన్యం

పోలీసుల అలక్ష్య వైఖరి

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, డిసెంబరు 22

గుంటూరుజిల్లా వేజండ్ల గ్రామంలో ముగ్గురు పేద వ్యవసాయ కార్మికులను అగ్రవర్ణాల వ్యక్తులు కొట్టి గాయపరిచిన ఉదంతం నేడిక్కడ తెలియవచ్చింది

ఈ సంఘటన 17 వ తేదీన జరిగింది. ఆ పేద వ్యవసాయ కార్మికులు చేరువలోని చేబ్రోలు పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేసినా, ఆ గాయపడిన వారిని వైద్యానికి పంపక రైతుల పక్షపాతి వైఖరి ప్రదర్శించారు.

గుంటూరుప్రాంతీయ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జొన్నల శివారెడ్డి ఈ సంఘటన తెలిసి, 20 వ తేదీన పోలీసు స్టేషన్‌కు వెళ్ళి నిగ్గదీసిన తర్వాతగాని రైతుల వారిని వైద్యుని వద్దకు పంపలేదు.

ఈ సంఘటన వివరాలిలా వున్నాయి:

వేజండ్ల గ్రామంలోని అంజిరెడ్డి, వెంకట్రావు అనువారల పుమ్మడికుండలో నుంచి అరటి పండ్లు తీసుకుని తినడం చూసిన యోసేపు అనే వ్యవసాయ కార్మికుడు ఈనెల 8 వ తేదీ సాయంత్రం సుమారు 4 లేక 4.30 గంటల మధ్య కూలికి సీప్పు మోస్తున్నాడు.

అంకిరెడ్డి కుమారుడు సత్యంతనుఆసామీ యోసేపును బంజలో మంచి పీప్పు ఎవర్ని అడిగి తెస్తున్నావని ప్రశ్నించి యోసేపుపై అదికాయించాడు "మీఅబ్బాయిని అడిగితెస్తున్నానని యోసేపు సమాధానం చెప్పగా తన కొడుకును అబ్బాయి అని అంటావా అని బూతులుతిట్టి యోసేపును సత్యం ఎగిరి కాలితో తన్నగా యోసేపు పెనక్కు పడి పోయాడు. సత్యం అంతట యోసేపుగొంతుపైన కాలేసి కొడుతుండగా యోసేపు తల్లి సుభద్రమ్మ (45 సం॥రాలు) అడ్డు వెళ్ళింది. సత్యం ఆమెను బూతులు తిట్టి కొడవలిపిడితో కొట్ట నాగాడు

దీరికేకలు విని ప్రక్కచేనులో గడ్డి కోసుకుంటున్న గ్రామవ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ చింతా బత్తిన జయరావు తల్లి అవ్వమ్మ (వయసు 65 సంవత్సరాలు), పరుగెత్తుకుంటూ అవ్వటికి వెళ్ళి ఎందుకు కొడ్తున్నావు అని ప్రశ్నించినందుకు ఆమెను బూతులు తిట్టి అంజిరెడ్డి, సత్యంలు అవ్వమ్మను కూడా కొట్టారు.

18 వ తేదీ పురుషం శ్రీ జయరావు తన తల్లి అవ్వమ్మ, సుభద్రమ్మ, యోసేపులను చేబ్రోలు పోలీసు స్టేషనుకు తీసుకొనివెళ్ళి రైటరుకు రిపోర్టు చేశాడు. స్టేషను రైటరు నేరస్తులను దండించకపోగా కనీసం డెబ్బలు తిన్న పేద వ్యవసాయ కార్మికులను డాక్టరు వద్దకైనా ఎందుకు రేపు రండి అన్నాడు. తిరిగి 19 వ తేదీన వెళ్ళగా తిరిగి రేపు రండి అని రైటరు తిప్పి పంపించాడు.

సిరియా మంత్రిచే భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ సందర్శన

హైదరాబాదు, డిసెంబరు 20

సిరియా ఎర్రకుమల శాఖ ఉపమంత్రి నజీబూరస్తాం విన్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఫ్యాక్టరీ సందర్శించారు డిప్యూటీ జనరల్‌మేనేజర్ శ్రీ అరి బాలసుబ్రహ్మణ్యం ఆయనకు ఒర్కైన్, అల్టర్నేటర్లు, తదితర షాపులు చూపించారు

సిరియాకు అదికారులను కలుసుకుని విమోట్లాడిన తర్వాత భారతదేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలూలు తనను ముగ్ధుణ్ణి చేశాయి, కొన్ని దేశాలను చూసిన దేశాలుగాను, వెనుకబడిన దేశాలుగాను పేర్కొనడం గతకాలపు విషయంగానే కనబడుతుందని ఆయన అన్నారు.

జనవరి 15 న నైరోబీ ఢిల్లీ రాక

న్యూ ఢిల్లీ, డిసెంబరు 22

టాంజానియా అధ్యక్షులు జూలియస్ నైరెరే భారతదేశంలో వారం రోజుల పర్యటనకు జనవరి 15 న యిక్కడకు రానున్నారు

ఈ పర్యటన సందర్భంగా ఆయన జవహర్ లాల్ నెహ్రూ అవార్డును స్వీకరిస్తారు.

ద్వైపాక్షిక అంతర్జాతీయ సమస్యలపై ఆయనభారతనాయకులతో చర్చలుజరుపుతారు.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు పరపతి

భూతనఖాబ్యాంకుకు రెవెన్యూమంత్రి శ్రీనరసారెడ్డి సూచన

హైద్రాబాదు డిసెంబరు 22

రైతుల సహకార, సేవాసంఘాలు, పాడిపరిశ్రమ, కోళ్ళపరిశ్రమలాంటి అనుబంధ వ్యవసాయ పరిశ్రమలను ఆదుకునేందుకుగాను అప్పులిచ్చే కార్యక్రమాన్ని విస్తరించ వలసిందిగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి నేడు రాష్ట్ర కేంద్ర భూతనఖాబ్యాంకును కోరారు.

ఆ బ్యాంకు 14 వ వార్షిక మహాసభకు యిక్కడి ప్రారంభోత్సవంచేస్తూ పన్నుకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు పరపతి అందిన పట్లయితే భూసంస్కరణల ఏదానికే అర్థం వుండదని ఆయన స్పష్టం చేశారు.

బ్యాంకుద్వారా అప్పులను చెల్లించడానికి వీలుగా అవసరమయిన వివిధ యోగ్యతాపత్రాలను యిచ్చే కార్యక్రమాన్ని వెగిర పరచడానికిగాను గ్రామస్థాయిలో నియామకాలు చేయబోవుచున్నట్లు రెవెన్యూశాఖలో నియమించడం జరుగుతుందని మంత్రి అన్నారు.

అంతకుముందు బ్యాంకు వైస్ చైర్మన్ శ్రీ బి రిత్నసభాపతి మంత్రికి స్వాగతం చెబుతూ, 5 వ ప్రణాళికలో రు 130 కోట్ల మేరకు రుణసౌకర్యాన్ని విస్తరించాలని బ్యాంకు కార్యక్రమం తీసుకున్నదని వివరించారు.

రు. 20 66 కోట్ల మొత్తంతో 130 ఎకరాలను వ్యవసాయ రిసైనాన్స్ కార్పొరేషన్ అమోదించిందని ఆయన తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకిచ్చిన పట్టాలకు సంబంధించిన భూముల సర్వేరం సర్వేచేయించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

భూసంస్కరణల అమలువల్ల మిగులు భూములను పొందిన వారిని ఆదుకునేందుకు వీలుగా ఒక భూ అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని సహకార సంఘాల కమిషనర్ శ్రీ టి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతి ప్రసంగ పాఠానికి తుదిరూపం

న్యూఢిల్లీ, డిసెంబరు 22

జనవరి 5 న పార్లమెంటు ఉభయ సభల సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రసంగించడానికి వీలుగా నేడు కేంద్రమంత్రివర్గం 3 గంటల పాటు చర్చించిన అనంతరం ప్రసంగ పాఠానికి తుది రూపు మిచ్చింది.

జస్లోక్ ఆస్పత్రినుండి జయప్రకాశ్ విడుదల

బొంబాయి డిసెంబరు 22

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం బాగా వున్నందున ఇక్కడి జస్లోక్ ఆస్పత్రి నుండి రేపు విడుదల చేస్తారు.

శ్రీ నారాయణ్ రేపు "వ్యగ్రహాలకి వెళుతున్నట్లు" ఆస్పత్రి మెడికల్ డైరెక్టరు శ్రీ కాంతిలాల్ షా మెహతా నేడు చెప్పారు

హుస్సేన్ జహీర్ మృతి

హైదరాబాదు, డిసెంబరు 22

పారిశ్రామిక, శాస్త్రీయ పరిశోధనామండలి మాజీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. హుస్సేన్ జహీర్ నేటి మధ్యాహ్నం మరణించారు.

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

వరంగల్‌లో సహకార శిక్షణా కేంద్రం

హైదరాబాద్, డిసెంబర్ 20

ప్రస్తుతం రాజమండ్రి, విజయవాడ, నంతపురం, హైదరాబాద్‌లలో ఒక్కొక్కటి చొప్పున 4 సహకార శిక్షణ కేంద్రాలు అస్తిత్వంలో వున్నాయి

తెలంగాణా ప్రాంతంలోని 9 జిల్లాల అవసరాలను తీర్చడానికి హైదరాబాద్‌లోని ఒకేఒక సహకార శిక్షణా కేంద్రానికి సాధ్యపడనందున, రాష్ట్ర సహకార యూనియన్ ఆధ్వర్యాన మరొక సహకార శిక్షణా కేంద్రాన్ని వరంగల్‌లో నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

1976 జనవరి 1 నుండి అమలులోకి వచ్చే ఈ శిక్షణా కేంద్రం వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాల అవసరాలను తీర్చుతుంది. జనవరి 6 న ఈ కేంద్రానికి ప్రారంభోత్సవం జరుగుతుంది.

రాష్ట్ర సహకార యూనియన్ సర్వసభ్య సమావేశం జనవరి 6 వ హైద్రాబాద్‌లో బదులుగా వరంగల్‌లో జరుగుతుంది.

వరంగల్‌జిల్లా సహకార మహాసభ కూడా జనవరి 6 7 తేదీల్లో వరంగల్‌లో జరుగుతుంది

అరబ్ మంత్రులు మినహా మిగతా బందీలు విడుదల

టెర్రరిస్టుల విమానం అల్జీర్స్ చేరిక

అల్జీర్స్ డిసెంబరు 22

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థలోని అరబ్ ప్రతినిధివర్గాల నాయకులను మినహా మిగతా వారిని టెర్రరిస్టులు నేడు విడుదల చేశారు

వియన్నా నుండి ఆస్ట్రియ విమానంలో తీసుకువచ్చిన బందీలను అల్జీరియా రాజధాని అల్జీర్స్ విమానాశ్రయంలో దిగిన వెంటనే విడుదల చేయటం జరిగింది

41 మంది బందీలు అడుగురు టెర్రరిస్టులతో యీ విమానం అల్జీర్స్ విమానాశ్రయంలో భారతీయ కాలమానం ప్రకారం సాయంత్రం 4 గంటలకు దిగింది

విమానాశ్రయంలో దిగిన కొద్ది నిముషాలకే టెర్రరిస్టులు వారి బందీలు విమానం నుండి జరిగారు. పారిపోయిన తమ సహచరులేరుడే జరిపిన కాల్పుల్లో గాయపడిన ఒక టెర్రరిస్టును వెంటనే అంబులెన్సులో తీసుకు వెళ్ళారు.

బందీలలో ఇది నూనె ఎగుమతి దేశాల మంత్రులుకూడా వున్నారు.

తాలివార్తలు

నూనె ఎగుమతి దేశాల కార్యాలయం నుండి నేటి ఉదయం ఐదుగురు టెర్రరిస్టులు, నిర్బంధంలో వున్న మంత్రులు, అధికారులను ఒక బస్సులో ఎక్కించుకుని వియన్నాలోని స్వెచాట్ విమానాశ్రయానికి తీసుకువెళ్ళారు.

సరిగ్గా అదే సమయానికి తీవ్రంగా గాయపడ్డ అరబ్ టెర్రరిస్టును అంబులెన్సులో ఎక్కించుకుని విమానాశ్రయానికి తీసుకు వచ్చారు.

నూనె ఎగుమతి కార్యాలయంలో చేసుకున్న ఒప్పందం మేరకు టెర్రరిస్టులు నిర్బంధంలో కి తీసుకున్న ఆస్ట్రియా అధికారులను, నూనె ఎగుమతి కార్యాలయంలోని వివిధ ఉద్యోగులను విడిచిపెట్టి, మిగిలిన వారితో ఉదయం గం. 7.45 లకు అక్కడికి 20 కిలోమీటర్ల దూరంలోవున్న విమానాశ్రయానికి బస్సులో వెళ్ళారు.

ఒప్పందం వివరాలు

నూనె ఎగుమతి దేశాల కార్యాలయంలో టెర్రరిస్టుల కార్యకలాపాలకు ఒక పరిష్కారం కుదిరినట్లు ఆస్ట్రియా హన్సలర్ బ్రూనో క్రీస్కీ నేడు ప్రకటించారు.

అయితే ఒప్పందం ప్రకారం, టెర్రరిస్టుల నిర్బంధంలోవున్న వారితో మంత్రి వర్గ ప్రతినిధివర్గాల అధినేతలు, వారితో కొంత మంది నూనె ఎగుమతి కార్యాలయ సిబ్బందిని కూడా తీసుకు వెడతారు.

నిర్బంధంలో వున్న 60 నుండి 70 మందిలో ఆస్ట్రియన్లు తదితరులు మాత్రం విడుదల చేయబడినారు.

టెర్రరిస్టులు, వారు నిర్బంధంలోకి తీసుకున్నవారు ఆల్జీరియా వెళతారు.

నిన్న జరిగిన కాల్పులలో ముగ్గురు చనిపోయారని వారిలో ఇద్దరు ఆస్ట్రియనులనీ క్రీస్కీ చెప్పారు.

ఆస్ట్రియాలో వుంటే నూనె ఎగుమతి కార్యాలయంలోని వుద్యోగులందరివీ వారు ఆస్ట్రియన్‌లైనా, విదేశీయులైనా విడిచిపెడతామని తెలిపారు.

తెల్లకోటు ధరించిన టెర్రరిస్టు సబ్‌మెషీన్‌గన్ పట్టుకుని బస్సులోకి నిర్బంధితులను ఎక్కిస్తూండగా పర్యవేక్షిస్తున్నాడనీ, ఆ బస్సులో ఐదుగురు టెర్రరిస్టులు, ఒక మహిళ, 33 మంది నిర్బంధితులు మాత్రం వున్నట్లు స్వయంగా చూసిన వారు తెలియజేశారు.

కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ సమావేశం

జనవరి 4 న

న్యూఢిల్లీ డిసెంబరు 22

కాంగ్రెస్‌పార్లమెంటరీపార్టీ జనవరి 4 న సాయంత్రం 5 గంటలకు ఇక్కడ సమావేశమౌతుంది.

అంతకుముందు అదేరోజున పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహక కమిటీ సమావేశమౌతుంది.

పార్లమెంటు శీతాకాల సమావేశం జనవరి 5 నుండి ప్రారంభమౌతుంది.

అస్ట్రేలియా మంత్రుల ప్రమాణ స్వీకారం

కాన్‌బెర్రా, డిసెంబరు 2.

అస్ట్రేలియా నూతనప్రభుత్వ మంత్రులు నేడు ప్రమాణ స్వీకారం చేశారని టాస్ తెలియజేసింది. గవర్నరు జనరలు జాన్ కెరీ మంత్రులచేత ప్రమాణస్వీకారంచేయించారు.

1981 నాటికి నూనె ఎగుమతి

శ్రీ మాలవీయా ఆశాభావం

అహమ్మదాబాద్, డిసెంబరు 22

1980-81 నాటికి భారతదేశం నూనె విషయంలో స్వయం సంపూర్ణతని సాధించి ఉమేగాక ఎగుమతి చేయగల స్థితికి చేరుకోగలదని భావిస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా విన్న తెలియజేశారు.

నూనె ఖనిజాయువుల కమిషన్ వుద్యోగుల యూనియన్ ప్రథమ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాంబే హైలో అంతకాలంకంటె అధికంగా నూనె, గ్యాస్ లభించే అవకాశాలున్నాయని అన్నారు

కచ్ ప్రాంతంలో నూనె అన్వేషణ కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తామని ఈ ప్రాంతంలో నూనె గణనీయంగా లభించవచ్చునని భావిస్తున్నామని అన్నారు.

కాశ్మీర్ ప్రాంతంలో యింతవరకు రు. కోట్లు ఖర్చుచేశామని అయినప్పటికి ఫలితాలు లభించలేదన్నారు.

నూనె ఖనిజాయువుల కమిషన్ పశ్చిమ మండలం ప్రధాన కార్యాలయంలో రిజర్వాయర్ ఇంజినీరింగ్ శిక్షణా కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు

సమావేశానికి ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు శ్రీ ఆర్. సి భాటియా అధ్యక్షత వహించారు.

పాల్వంచ స్పాంజి ఐరన్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుచే

కొత్తగూడెం, డిసెంబరు 22

పాల్వంచవద్ద స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శంకుస్థాపన చేశారు బహిరంగ పారిశ్రామికాభివృద్ధి సంస్థ సహాయంతో రు. 7 కోట్లు వ్యయంతో నిర్మిస్తున్న ఈ ఫ్యాక్టరీ దేశంలోనే ఈతరహా ఫ్యాక్టరీలలో మొదటిది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం ప్రాజెక్టు నివేదికను చదివారు

ఐ. డి. సి పారిశ్రామికాభివృద్ధి సంస్థ ప్రతినిధి రొజెర్సీరొల్లార్, దస్త్రాల కంపెనీ ప్రతినిధి శ్రీ పాద్దారాధి, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఏ ఆర్. రామమూర్తి తదితరులు సభలో ప్రసంగించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ప్రణాళికా దృఢసంకల్పంతోవుందని అన్నారు. పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి పరుస్తారని అన్నారు.

ప్రాజెక్టు ఇంజనీరు వందన సమర్పణ చేశారు

అనంతరం ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్

(మిగతా 4 వ పేజీలో)

26 న కేరళ మంత్రివర్గ విస్తరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 22

కేరళలో శ్రీ అచ్యుతమీనన్ నాయకత్వాన గల ఐదు పార్టీల ఐక్యసంఘపు మంత్రి మండలిలో కేరళ కాంగ్రెసు ఈ నెల 26 న చేరుతుంది. కేరళ కాంగ్రెసుకు చెందిన శ్రీ బాలకృష్ణపిళ్ళై (యం. పి) శ్రీ కె. యం. మణి మంత్రివర్గంలో చేరుతారు.

వివిధ సమస్యలపై కాంగ్రెస - కేరళ కాంగ్రెస్ ల మధ్య మూడు అంశాల ఒప్పందం కుదరటంతో కేరళ కాంగ్రెస్ మంత్రివర్గంలో చేరటానికి మార్గం సుగమం అయింది.

అంతకుముందు ఉభయ పార్టీల నాయకులు ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకున్నారు.

బెంగుళూరులో 25 మంది ఆస్తుల స్వాధీనం

అమ్మకంపన్ను బకాయిలు చెల్లించనందుకు

బెంగుళూరు, డిసెంబరు 22

అమ్మకంపన్ను బకాయిలను చెల్లించనందుకు గురువారం రోజులలో 25 మంది ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు బెంగుళూరు డివిజను కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనరు శ్రీ కె మారప్పరెడ్డి నేడు తెలియజేశారు.

స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రు. 8 54 లక్షలని చెప్పారు

నగరంలో మొత్తం రు 3 కోట్ల మేరకు అమ్మకం పన్ను బకాయిలు వున్నాయని అన్నారు.

స్వాధీన పరుచుకున్న ఆస్తుల యజమానులలో ఒక ఎక్సైజు కాంట్రాక్టరు, హోటల్ యజమాని, ఆటోమొబైల్ విడిభాగాల డీలరు, మందుల డీలరు, లక్షపరిశ్రమిక వేత్తలు వున్నారని చెప్పారు.

మరి కొన్ని కేసుల సందర్భంగా అధికారులు, కార్లు స్కూటర్లు, వాన్ లు స్వాధీనం చేసుకున్నారు.

బకాయిల వసూలుకు నెల రోజుల నుండి ప్రారంభించిన కార్యక్రమంలో ఇంతవరకు రు. 15 58 లక్షల విలువగల ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు శ్రీ రెడ్డి తెలిపారు.

దీనిలో 50 శాతం బకాయిలను చెల్లించి తమ ఆస్తులను విడిపించుకున్నారని అన్నారు



చంద్రం బిల్డింగ్స్ (విశాలాంధ్ర)లో భారత కమ్యూనిస్టుపార్టీ స్వర్ణోత్సవ సభలో ప్రసంగిస్తున్న శ్రీ సై. వి. కృష్ణారావు, వేదికపై వరసగా శ్రీ చలసాని వాసుదేవరావు, శ్రీ దాసరి నాగభూషణరావు, శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, సభలో పాల్గొన్న ఆహూతుల్లో కొందరు



విశాలాంధ్ర

1975 డిసెంబరు 23 మంగళవారం

కొత్తగా సి.ఐ.ఏ. తీర్థంపుచ్చుకున్న జార్జిబుష్ అసలురంగు

విదేశీ నాయకుల "మర్డర్లపై మారుటోరియం" ప్రకటించవలసిందిగా సి ఐ ఏ కు ఆదేశాలు జారీ చేస్తానని అమెరికా అధ్యక్షుడు ఫోర్డు యిటీవలనే ప్రకటించారు. తమకు యిష్టంలేని పరాయి ప్రభుత్వాలను కూల్చడానికి పథకాలను సి. ఐ ఏ. కొనసాగించుతుందని కొత్తగా సి ఐ. ఏ. డైరెక్టర్ గా నియమితులైన జార్జిబుష్ సెనెట్ ఆర్మడ్ సర్వీసు కమిటీ విచారణలో స్పష్టం చేయడానికి ఏ నీతి నియమాలు అడ్డంరాలేదు. "సైనిక తిరుగుబాటులకు సి ఐ ఏ. తోడ్పాటు వుండబోదని నేను మీకు చెప్పలేను" యిదీ అతడు అన్నమాట.

సి. ఐ ఏ విశ్వవిఖ్యాతి గాంచిన హత్యా రాజకీయాలపై ప్రపంచమంతా అట్టుడికినట్లు ఉడికిపోతున్నది రోజురోజుకు అప్రతిష్టపాలౌతున్న అమెరికా పాలకులు ప్రపంచాన్ని మభ్యపెట్టడానికి యింతవరకుచేసిన, చేస్తున్న ప్రకటనలో భాగమే అమెరికా అధ్యక్షులు ఫోర్డ్ చేసిన ప్రకటన. ప్రపంచ ప్రజల నిరసన పరంపరతో కంపరమెత్తినఫోర్డ్ పైవిధంగా ప్రకటించకతప్పలేదు ఆయన మాటలకూ, చేతలకూ పొంతన వుంటుందని విశ్వసించడం అమాయకమే అవుతుంది ఇన్ని నీతులు చెబుతున్న ఫోర్డ్, ఆదేశాలు జారీచేశామని ప్రకటిస్తున్న అధ్యక్షుడు రహస్యంగా తన కార్యకలాపాలను కొనసాగిస్తూనేవున్నాడు. తాజాగా అంగోలా రిపబ్లిక్ లో పోటీ విముక్తి సంస్థలకు మిలియన్ల డాలర్లు, నౌకలనిండా ఆయుధాలు సరఫరా చేస్తున్నాడు. వర్తమాన దేశాల్లో అస్థిరత, పరిస్థితుల కల్పనకు ప్రాతిపదికలు రూపొందిస్తూనేవున్నాడు పోర్చుగల్ విప్లవక్రమాన్ని అడ్డుకొనేందుకు సి ఐ ఏ బంట్లతోసహా అన్ని అస్త్రాలను ప్రయోగించడం ఎవరికి తెలియని విషయం. బంగ్లాదేశ్ లో సి. ఐ ఏ అదృశ్య హస్తం ఎంతఘోరానికి తలపడిందో తాజా ఉదాహరణ బంగ్లాజాతిపిత బంగబంధు ముజిబ్, ఇతర జాతీయ నాయకుల ఘోరహత్యలు కళ్ళెదుట జరుగుతున్న యీ నగ్నసత్యాల చాటున దాక్కోవాలని ప్రయత్నించడం ఫోర్డ్ అవివేకాన్నే సూచిస్తుంది

పోతే పెకింగ్ లో అమెరికా లైజాన్ ఆఫీసు అధినేతగా వుండి ప్రస్తుతంకొత్తగా సి ఐ.ఏ తీర్థంపుచ్చుకొన్న బుష్ పూర్తిగా రాజకీయాలకు ప్రాముఖ్యత యిచ్చే వ్యక్తి అని అతన్ని సి.ఐ ఏ డైరెక్టర్ గా నియమించడానికి వీలులేదని సెనేట్ ఇంటలిజెన్స్ కమిటీకి నాయకత్వం వహిస్తున్న సెనెటర్ ఫ్రాంక్ చర్చ్ స్పష్టంగా చెప్పాడు అయితే ఆయన అభ్యంతరాన్ని ప్రభుత్వం త్రోసివేసింది ఇలాంటి అరాజకీయాలకు ప్రాధాన్యత యిచ్చే వ్యక్తి సి ఐ.ఏ. డైరెక్టర్ అయితే యిక రానున్న పరిణామాలను సభ్యప్రపంచం చక్కగాఊహించుకోగలదు అందునా సైనిక తిరుగుబాటులకు పూర్తితోడ్పాటు వుంటుందని కుండబద్దలు కొట్టినట్లు ఒక ప్రక్క చెబుతూనే వున్నాడు

పైగా ప్రపంచ వ్యాప్తంగా కూపీలు తీయడంలోనూ, తమకు కానలసిన రహస్య సమాచారి సేకరణలోనూ అమెరికా మిషనరీలను, మతసంబంధమైనవారిని వినియోగించాల్సిందేనని గూడా అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది రిపబ్లికన్ సెనెటర్ మార్క్ హాట్‌ఫీల్డ్ అమెరికా అధ్యక్షభవన సలహాదారు ఫిలిప్ బుచెన్ ప్రభృతులు వ్రాసిన లేఖలలో యీ విషయం స్పష్టీకరించారు

వీటన్నింటిబట్టి ఒక్క విషయం స్పష్టమవుతున్నది. ఫోర్డ్ ఎన్ని ప్రకటనలుచేసినా, ఎన్ని కల్లబొల్లికబుర్లుచెప్పి కాలయాపన చేసినా ఈఅంతర్జాతీయ మహమ్మారిగా గణుతికెక్కిన ఈ సి ఐ ఏ. విచ్ఛిన్నకర,హత్యా రాజకీయాలు, వికృత చర్యలు యింకా అధికాధికం కానున్నాయి. అంతేకాని సడలిపోయే అవకాశం ఏమీ లేదు కాబట్టి శాఖోపశాఖలుగా విస్తరించి ప్రగతిశీల, ప్రజాతంత్ర ప్రభుత్వాలకు పార్టీలకు అస్తిత్వం ప్రమాదం వాటిల్లచేసే యీ విషవృక్షాన్ని ఎన్నో రూపాల్లో వున్న దీని కుహకతత్వాన్ని సమూలంగా సరికి వేయడానికి భారతదేశంలోని దేశభక్తి యుత శక్తులు అభ్యుదయశక్తులు సమాయత్తంకానిదే మనకు శాంతి, విశ్రాంతివుండదు

పంట నష్టాలు - ప్రభుత్వ బాధ్యత

అధిక వర్షాలవల్ల ఈ ఏడాది దెల్లా ప్రాంతంలోనూ ఇటు పెద్ద ప్రాంతాలలోనివి పైరు దాదాపు నష్టపోయాయి వర్షాలు ప్రకటనలు వున్నాయని పంటలుబాగావుండుతాయని ఆశలు పెట్టుకొన్న రైతాంగానికి తీవ్ర ఆశాభంగం కలిగింది.

రోజూ వర్షాలవల్ల దెల్లాలో మహారాష్ట్రలాంటి వర్షాభావ ప్రదేశాలకు దోవకాటు వచ్చింది. మందులు చల్లడం, వెంటనే వర్షం పడటం తిరిగి మందులు చల్లడం మళ్ళీ వర్షం పడటం వల్ల మందుల ఖర్చేగాని తెగుళ్ళు నివారణ మాత్రం జరగలేదు

తీరా వరి కొయ్యటం వచ్చింది చేలలో 2 3 అడుగుల లోతు నీరు. పైన వర్షం కోసిన పని అరపైయడానికి. కొట్టడానికి చోటు లేదు అవకాశంలేదు కూలీలకు రోజుకు 15-16 రూపాయలు యిచ్చి దగ్గర్లో మిద పని చేయించి. అయిన కాడికి కొట్టించి. తడిపోడి ధాన్యాన్ని మిల్లులవారికి తారిస్తామన్న ధరకు ఇస్తా 1 కి 45/- రూపాయలకు అమ్మిన రైతుల అవస్థ వర్ణనాతీతం

ఈ కారణంగా కృష్ణా గోదావరి దెల్లాలలో ఈ సంవత్సరం పంట దిగుబడి బాగా తగ్గింది. బాగా ఎరువులు, క్రిమి సంహారక మందులు వేసిన చేలలో కూడా సగటు యూనిట్ కి 15 బస్తాలకు మించడంలేదు కొన్ని ప్రదేశాలలో యూనిట్ కి 10 బస్తాలే అవుతున్నాయి.

శిస్తులు బాగా పెరిగాయి ధాన్యం దిగుబడి, ధరలు తగ్గాయి అప్పులభారం వన్నుల భారం పెరిగింది ఇక రైతుల గోడును గురించి చెప్పుకోవలసిన దేముంది?

వర్షాలియాబొగాకు ఒకటికి రెండుమూడు సార్లు వేయవలసి వచ్చింది. నాడధర విపరీతంగా పెరిగిపోయింది. మిరప పైరు ఎరి నీటి కూడా అంతే ఒకటి రెండు,మూడుసార్లు వేయవలసి వచ్చింది.

ఇక మెట్టప్రాంతాల పైర్ల పరిస్థితి కూడా ఇదేవిధంగా తయారయింది. అనంతపురం జిల్లాలో కొంతపంట కోతకు వచ్చిన సమయంలో కురిసిన వర్షాలవల్ల నిండిన పంట అంతా పాడై పోయింది. నల్లపంట పరిస్థితి కూడా ఇంతే.

కర్నూలు, కడప, అనంతపురం, మహబూబ్‌నగర్ దాదాపు మెట్టప్రాంతాలన్నిటా వేరుశెనగ పైరు మాత్రం బాగా పెరిగి, ఊడలుదిగి, నిండెలా వేయక పూతకే పోయింది పండిన పంట కంటె ఖర్చులు ఎక్కువయ్యాయి.

మిరప, ఉల్లి పంటలు కూడా అలాగే పాడైపోయాయి నల్లగొండజిల్లాలో ఆముదపు పంట బాగా దెబ్బతిన్నది. ఆదిలాబాదుజిల్లాలో ప్రస్తుత పంట ముఖ్యమైనది. ఈ ఏడాదికి యిటీవల 40-50 కిలోల ప్రతి పండింది 2,3 క్వింటాళ్ళు ఎండే బూమిలో ఈ విధంగా పంట నష్టమయింది.

అధిక వర్షాలకు తోడు తెగుళ్ళు తోడు పోయాయి రాజేశ్వ పంటల వల్ల పెద్ద ప్రాంత రైతులకు ఆదాయం వచ్చేది. ఈ ఏడాది ప్రధాన వాణిజ్య పంటలు దెబ్బతిన డంవల్ల. వ్యవసాయ ఖర్చులు రావడమే కష్టంగా తయారయింది

రైతుల పరిస్థితి ఇంత ఆందోళనకరంగా తయారయితే ప్రభుత్వం మాత్రం వీరికి సాంత్వనలేదు లేదు

వసూళ్ళ జబర్దస్తీ

దెల్లా జిల్లాలో తడిపోడి ధాన్యాన్ని మిల్లులకు ఏరకో అమ్మివేసే, ఇప్పుడు లెవీ చెల్లించవలసిందిగా నోటీసులు జారీ అయ్యాయి పంటలపోయి రైతులు అవస్థ పడుతుంటే ఎకరంపై ఐది మూడు వున్న సామాన్య రైతులుండి కూడా లెవీ ఇవ్వవలసిందిగా జబ్దస్తీ జరుగుతుంది. గత ఏడాది లెవీ చెల్లించిన వారిపై కేసులు తిప్పేశారని ఒక పక్కన గతఏడాది లెవీకి, యీ ఏడాది లెవీ రెండు యిస్తేనే, గత ఏడాది కేసులు పోతాయని అధికారులు లెవీ వసూళ్ళకై లగలగా అంటున్నారు

కృష్ణా, గోదావరి దెల్లాలకింద జనవరి నుండి మార్చి వరకు శిస్తు వసూలు చేసే సాంప్రదాయం. ఈసంవత్సరం జనవరిలో చెల్లించవలసిన శిస్తును డిసెంబరు నెలాఖరుకే చెల్లించాలని గ్రామాలలో దండోరాలు వేశారు. రెవిన్యూ అధికార్లు హడావుడి అప్పుడే ప్రారంభమయింది ఈ మార్పు ఎందుకు జరిగింది? ఏ అర్థనైన్సు పురస్కరించుకుని అధికార్లు ఈవిధంగా ప్రవర్తిస్తున్నారో అర్థం కావడంలేదు.

ఎండిన కొద్ది ధాన్యానికి దర లేదు. ధాన్యాన్ని కొంటామని అడిగేవాడులేడు ఈ పరిస్థితులలో శిస్తులు ఎలా కడతారో మరి?

ఈ సంవత్సరపు ప్రత్యేక పరిస్థితులను ప్రభుత్వం సానుభూతితో అర్థం చేసుకోవడము రైతును ఆదుకోవడం ఎంతైనా అవసరం ఇందుకుగాను ప్రభుత్వం ఈ క్రింది కనీసకార్యాలు తీసుకోవాలని కోరుతున్నాం :

1 పంటలు దెబ్బతిన్న ప్రాంతాలలో ఏ రైతు కారైతు శిస్తు రెమిషన్‌కు అప్లికేషన్లు పెట్టాలని కోరకుండా అయాప్రాంతాల పరిస్థితినిబట్టి జనరల్ రెమిషన్ ప్రకటించాలి రెమిషన్ రూల్సు ప్రకారం 4 అణాల పంటలు కంటె గిట్టుబడే పూర్తి రెమిషన్ 6 అణాలకు తక్కువగావుంటే అర్థ రెమిషన్ వుంటుంది రెమిషన్ యివ్వడానికి గాను ఎంత దిగుబడిని నిర్ణయించే ప్రభుత్వ హామీలో పేర్కొని దీనిని ఈ నాటి పరిస్థితులకు అనుగుణంగా మార్చవలసివుంది. అదికార్లు శిస్తువసూలు చేసిన తరువాత రెమిషన్ను ప్రకటించరాదు గాక, పెట్టనే రెమిషన్ను ప్రకటించాలి. అలా యిచ్చినచోట ఆయా గ్రామాల రైతులకు తెలియచేయాలి

2. వాణిజ్య పంటల పన్నును యీ ఏడాదికి రద్దుచేయాలి.

3 కృష్ణా. గోదావరి జిల్లాలలో శిస్తు వసూళ్ళను ఇదివరకు మాదిరిగానే జనవరి నుండి ప్రారంభించాలి

4 5 ఎకరాల లోపుల రైతులకులెవీ పూర్తిగా మినహాయింపు యివ్వాలి. లెవీ యివ్వనందుకు సామాన్య రైతులపై వున్న కేసు ను దేషంతుగా ఉపసంహరించాలి.

5 పంటలు నష్టపోయిన ప్రాంతాలలో సహకారసంఘాల అప్పులవసూలు, తక్కావీ అప్పుల వసూలు ఆపాలి (వాయిదా వేయాలి).

6 సహకార సంఘాలద్వారా, వాణిజ్య బ్యాంకుల నుండి రైతులకు విరివిగా సులభ పద్ధతిపై అప్పులు మంజూరు చేసేటట్లు చూడాలి

7. తెగిపోయిన చెరువులకు వెంటనే మరమ్మత్తు చేయాలి.

8. పంటలు నష్టపోయిన ప్రాంతాలలో రెండవ పంటకు పీడున్న బోర్లు అట్టి అవకాశం కల్పించాలి.

9. శిస్తు రెమిషన్లు యిచ్చిన మేరకు దేవాదాయ ధర్మాదాయ వక్ఫ్ భూములు కౌలుదార్లతోసహా అందరి కౌలుదార్లకు అర్హులు యిప్పించాలి

10. వ్యవసాయ పంటలకు గిట్టుబాటయిన ధరలు నిర్ణయించి, ఆ ధరలు రైతులు ముట్టజెప్పడానికి తగిన చర్యలుతీసుకోవాలి రసాయనిక ఎరువుల ధరలు బాగాతగ్గించాలి

మాస్కో, డిసెంబరు 16

స్పెయిన్‌లో రాజకీయ, ఆర్థిక డిమాండ్ల స్థానంలో కార్మికవర్గం పెద్ద యెత్తున సమ్మెల నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నది. స్పెయిన్‌లోని రెండవ పెద్దపట్టణమైన బార్సిలోనా ఈనెల 11 వ తేదీన సమ్మెల వెల్లువతో ముగిపోయింది. అంతకు ముందు రోజు మాంద్రిడ్‌లో 25 వేలమంది ఇంజనీరింగ్. నిర్మాణ పరిశ్రమల కార్మికులు సమ్మె చేశారు దీనితో నిర్మాణ కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయని విలేకరులు పంపిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

రాజకీయ ఖైదీల నందరినీ విడుదల చేయాలని, పౌర హక్కులను, ఎన్నికా స్వేచ్ఛను పునరుద్ధరించాలని సమ్మెదారులు డిమాండ్ చేస్తున్నారు ఈ నెల 10 వ తేదీన మాద్రిడ్‌లో రాజకీయ ఖైదీల బంధువుల సత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఇటువంటి సమావేశాలను నిషేధించినప్పటికి వారు ధాటియం చేయకుండా సమావేశాలు జరిపారు స్పెయిన్ లోని రాజకీయ ఖైదీల పరిస్థితులపై విదేశ రాయబార కార్యాలయాలకు పంపేందుకు లేఖలను తయారుచేసినట్లు వారు తెలియాలు అయితే ఆలేఖలు పంపనివ్వకుండా పోలీసులు నిరోధించారు.

కార్మికవర్గ నాయకులు మార్క్సిస్టులకూ దాను తిరిగి అరెస్టుచేసి చేతికిబేడీలువేసి మేజిస్ట్రేటుముందు ఈ నెల 10 న హాజరు పరిచారు. తరువాత అయన్ను కస్టడీలోకి పంపారు. వారం రోజులక్రితమే అయన్ను జైలునుండి విడుదల చేయాలని జరిగింది కర్ఫ్యూ అధికారం స్వీకరించిన తరువాత ఎంతో ఉత్తేజం కూడా కలిగించింది.

బిల్డింగ్స్ ఎదురు రోడ్డు ఇరువైపులా అరుణ పతాకాలు, పార్టీ కార్యక్రమం. లక్ష్యాలను తెలియజేసే బ్యానర్లు ప్లేకార్డులు వెలిశాయి.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తుండగా "ఎత్తా మన ఎర్రజెండా ఎర్రకాంతులు దీకలు కిండగ" అంటూ ప్రజానాట్య మండలి గాయకులు గళమెత్తగా జాతీయ గీతం ప్రేక్షకులు మిన్నుముట్టాయ్,

విశాలాంధ్ర ప్రజానాట్యమండలి కళాకారులు నీరా, శ్రీనివాసరావు నాగరాజు, శ్రీమతి సత్యవతి 'దేశమునుప్రేమించుమన్న' 'అనేదేశ భక్తిగీతం 'మృతవీరులారా జోహార్లారా' అనేమృతవీరులసంస్మరణ గీతం అలాపనతో సభ ఎంతో ఉత్తేజకర వాతావరణంలో ప్రారంభమైనది

సాయంత్రం వరకు ఆ ప్రాంగణమే కాదు చుట్టూ ఉత్సాహపూరితవాతావరణమే నాయింది 8 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ప్రేమ్‌జీ పోటయ్య, నిరంజన్‌ల సంగీత సారధ్యంలో సూర్యనారాయణ పరీక్షితోపాటు పిల్లలు కూడా పాటలు పాడారు. అనంతరం విశాలాంధ్ర ప్రజానాట్యమండలివారు (శ్రీ యం జి. రామారావు రచించిన 'యుగసంధి' నాటికను నీరా దర్శకత్వంలో యెంతో ఉత్తేజకరంగా ప్రదర్శించారు.

శ్రీయుతులు గోపాలకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ప్రసాద్, ఉషా, జగన్, మురళి, కనకారావు నీరా, విజయ యీ నాటికలో పాల్గొన్నారు.

కవిత అజయ్య పాటకాలు బాలికలు కూడా యెంతో చొరవతో రెండు చిన్న నాటికలను ముగ్ధులనూ ప్రదర్శించారు. రాత్రి 12 గంటల వరకు జరిగిన యీ కార్యక్రమంలో జనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్పెయిన్ ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మెల వెల్లువ

పార్టీ స్వర్ణోత్సవ కానుక

కొత్తగూడెం కార్యకర్తల దీక్ష

కొత్తగూడెం, డిసెంబరు 23

భారత కమ్యూనిస్టు పార్టీ స్వర్ణోత్సవాల సందర్భంగా ఆనుకూలంగా చేపట్టబడిన పార్టీ పతకం పర్యటనలేమిన పెంపుదల ఉద్యమంలో భాగంగా కొత్తగూడెంలోని పార్టీ కార్యకర్తలు ఎంతో పట్టుదలను చూపారు. ప్రదర్శించారు. స్వర్ణోత్సవాల కానుకగా అక్కడి ప్రస్తుత 220 కాపీలున్న విశాలాంధ్రను 525 కాపీలకు పెంచారు

అలాగే "న్యూఏజ్" 8 నుండి 10 కు కొత్తగా "కొత్తగా" ను 10. కమ్యూనిజం 50 నుండి 100 కు, "హంగామా" 5 నుండి 30 కి పెంచారు యింకా 26 వ తేదీ వరకు యీ పెంపుదల ఉద్యమాన్ని సాగించే కార్యక్రమంలో వున్నారు.

ఈ కార్యక్రమానికి స్థానిక కమ్యూనిస్టుపార్టీ నాయకులు, న్యాయవాది శ్రీ ఎ గురువప్రసాద్ నాయకత్వం వహించారు.

అన్నాడి. ఎం.కె. నాయకులు ప్రధానితో భేటీ

మద్రాసు. డిసెంబరు 22

అన్నా డి. యం. కె. డిప్యూటీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. మనోహరన్ (ఎం.పి.), పార్టీ కార్యదర్శి శ్రీ కదాయ్ చెళియనులు ఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధీని కలుసుకుని "వివిధ అంశాలపై" చర్చలు జరిపినట్లు నేడిక్కడి అన్నా డి యం కె ప్రధాన కార్యాలయం నుండి విడుదలయిన అధికార పత్రికా ప్రకటనవల్ల తెలుస్తున్నది

ఈ చర్చలు నిన్న రాత్రి 30 నిమిషాలు జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ చర్చలు ఉభయ పక్షాలకు సంతృప్తినిచ్చాయని ప్రకటించారు

విధానాలపై నిర్ణయం తీసుకొనే ముందు తమను సంప్రదించాలని ప్రధాని ప్రతి పక్ష గ్రూపులు డెమోక్రాటిక్ అంటూ డెమోక్రాటిక్ పార్టీ పార్టీలకు కామన్ మార్కెట్ దళాలకు విజ్ఞప్తి చేశారు

ఫ్రాంకో మరణించినా మారని ప్రభుత్వం

స్పానిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగేళ్ళ క్రితమేమొదలైన ఉద్యమాన్ని చూసి ఫ్రాంకో పాలనుడు ఇంగ్ కార్లోస్ తికమక పడిపోతున్నాడు. స్పానిష్ కమ్యూనిస్టులు, ఇతర ప్రజాతంత్ర నాయకులు తిరిగి స్వేచ్ఛను రాకుండా నిరోధించేందుకు పోలీసు బలగాలను అప్రమత్తంగా వుంచడం జరిగింది. ప్రజలను ప్రజా ఉద్యమాలను అణచివేయటానికిఅనుసరిస్తున్న తీవ్ర మైన కాఠిన్యం చూస్తున్న ప్రజలు, ఫ్రాంకో మరణించినా ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఎలాంటి మార్పు జరుగలేదని,ప్రజలు భావిస్తున్నారు స్పానిష్ ప్రజలు కార్లోసకు "ఫ్రాంకో కార్లోస్" అని పేరు పెట్టారు.

(సి ఎన్ ఎన్)

చంద్రం బిల్డింగ్స్ (విశాలాంధ్ర)లో 21వ తేదీ జరిగిన స్వర్ణోత్సవ సభలో పార్టీ రాష్ట్ర నాయకత్వంతో, సన్మానితులైన మృతవీరుల కుటుంబాలు, ఇతర సన్మానితులు

చంద్రం బిల్డింగ్స్‌లో కనుల పండువుగా సభ

విజయవాడ డిసెంబరు 22

'చంద్రం బిల్డింగ్స్' చుట్టూ విద్యుత్ కాంతులు, అరుణపతాకాలు ధ్వజాలు, అందంగా అలంకరించబడిన తోరణాలు, ద్వారాలు ఉత్సవానికి విచ్చేసిన వారందరినీ ఎంతగానో ఆకర్షించాయి ఒకరోజు వ్యవధిలోనే కార్యాలయంలోని పార్టీ కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో, పట్టుదలతో కొలాహలంగా యీ అలంకరణ పనులన్నీ చేపట్టి స్వయంగా ద్వారాలు, ప్లేకార్డులు తయారుచేసి తెల్లవారేటప్పటికి చుట్టూ అరుణారుణ వాతావరణాన్ని సృష్టించడం ఎంతో ఉత్తేజం కూడా కలిగించింది.

బిల్డింగ్స్ ఎదురు రోడ్డు ఇరువైపులా అరుణ పతాకాలు, పార్టీ కార్యక్రమం. లక్ష్యాలను తెలియజేసే బ్యానర్లు ప్లేకార్డులు వెలిశాయి.

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తుండగా "ఎత్తా మన ఎర్రజెండా ఎర్రకాంతులు దీకలు కిండగ" అంటూ ప్రజానాట్య మండలి గాయకులు గళమెత్తగా జాతీయ గీతం ప్రేక్షకులు మిన్నుముట్టాయ్,

విశాలాంధ్ర ప్రజానాట్యమండలివారు కళాకారులు నీరా, శ్రీనివాసరావు నాగరాజు, శ్రీమతి సత్యవతి 'దేశమునుప్రేమించుమన్న' 'అనేదేశ భక్తిగీతం 'మృతవీరులారా జోహార్లారా' అనేమృతవీరులసంస్మరణ గీతం అలాపనతో సభ ఎంతో ఉత్తేజకర వాతావరణంలో ప్రారంభమైనది

సాయంత్రం వరకు ఆ ప్రాంగణమే కాదు చుట్టూ ఉత్సాహపూరితవాతావరణమే నాయింది 8 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ప్రేమ్‌జీ పోటయ్య, నిరంజన్‌ల సంగీత సారధ్యంలో సూర్యనారాయణ పరీక్షితోపాటు పిల్లలు కూడా పాటలు పాడారు. అనంతరం విశాలాంధ్ర ప్రజానాట్యమండలివారు (శ్రీ యం జి. రామారావు రచించిన 'యుగసంధి' నాటికను నీరా దర్శకత్వంలో యెంతో ఉత్తేజకరంగా ప్రదర్శించారు.

శ్రీయుతులు గోపాలకృష్ణమూర్తి, శ్రీనివాసరావు, ప్రసాద్, ఉషా, జగన్, మురళి, కనకారావు నీరా, విజయ యీ నాటికలో పాల్గొన్నారు.

కవిత అజయ్య పాటకాలు బాలికలు కూడా యెంతో చొరవతో రెండు చిన్న నాటికలను ముగ్ధులనూ ప్రదర్శించారు. రాత్రి 12 గంటల వరకు జరిగిన యీ కార్యక్రమంలో జనం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్జెంటైనాలో తిరుగుబాటు విరమణ

బ్యూనోస్ ఎయిర్స్ డిసెంబరు 21

అర్జెంటైనా అధ్యక్షురాలు శ్రీమతి మారియా ఏవెలా పెరాన్ అధికారానికి వ్యతిరేకంగా మిలిటరీ వైమానిక దళం మూడు రోజులుగా జరుపుతున్న తిరుగుబాటు నేటితోముగిసింది

అధ్యక్ష భవనంనుండి వెడలిపోయిన ప్రకటన ప్రకారం, మోరాస్ విమాన స్థావరంలోని తిరుగుబాటు నాయకులు, ప్రభుత్వ ఉత్తర్వులను తిరిగి ఎప్పటిలాగే పాటిస్తామని తెలిపింది.

గత వారంగా తిరుగుబాటుదారుల వారి కమాండర్ల మధ్య సంప్రదింపులు జరిగాయి ఫలితంగా తిరుగుబాటుదారులు లొంగిపోయారు.

దీనివల్ల తలెత్తిన ప్రశాంతంగా నిద్రపోవచ్చు, పిల్లలు బంగాళాలు లేకుండా పార్కుల్లోకి వెళ్ళి ఆడుకోవచ్చు. ఇసాబెలా పెరాన్ ప్రభుత్వం క్రింద పునర్నిర్మాణ, ప్రగతి పథంవెంట పురోగమించు మన కృషిని కొనసాగించవచ్చు" అని అధ్యక్ష భవన ప్రకటన తెలిపింది.

ఇరాన్ రాజుతో పాక్‌మంత్రి చర్చలు

న్యూఢిల్లీ డిసెంబరు 21

పాకిస్థాన్ విదేశీ వ్యవహారాల, రక్షణ శాఖ మంత్రి అజీజ్ అహ్మద్, ఇరాన్ రాజు షా మధ్య నిన్న టెహరాన్‌లో చర్చలు జరిపారని పాకిస్థాన్ రేడియో తెలియజేసింది

ఈ చర్చలకు ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అబ్బాసి అలీ ఖలాత్‌బరీ హాజరయ్యారని, కాని చర్చల సారాంశాన్ని మాత్రం వెల్లడించలేదు.

టెహరాన్‌లో అధికారపూర్వకంగా మూడు రోజులు ఎక్కడుండేందుకు అజీజ్ అహ్మద్ నిన్న టెహరాన్ చేరుకొన్నారు.

పార్టీ నిర్మాతలు

కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావు

కృష్ణాజిల్లా దివిసీమ ప్రజల ప్రియతమ నాయకుడు చల్లపల్లి నారాయణరావు చల్లపల్లిలో జన్మించారు. జాతీయోద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1939 లో కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగా చేరి మొట్టమొదటిసారిగా కృష్ణాజిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాణానికి కృషిచేశారు 1940 లో దివితాలూకా అకలియూత నడిపారు 942 లో మంగళాపురం బందరు ప్రదేశాలపై పోరాటాలు నడిపినందుకు హింసలపాలై జైలుకు వెళ్ళారు. 1944 నుంచీ జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శిగా వున్నారు.

1946 లో కృష్ణలంక పేద రైతు హక్కులకై నడిపిన పోరాట పరితంగా ప్రభుత్వం ఎస్టేట్ భూముల అన్యాక్రాంత నిషేధం చట్టం నిచ్చింది. రహస్యజీవితం గడుపుతూ 1950 మే 12 న గోగినేని జాతయ్యకోపాటు అరెస్టయ్యారు తలగడదీవి కొత్తపాలెంలో అయన్ను కాల్చివేశారు.

నారాయణరావును మొదట తొడలో కాల్చారు - "మానవుని ప్రాణం తొడలో కాదు హృదయంలో వుంది నీకు దమ్ములుంటే హృదయాన్ని గురిపెట్టి కాల్చుకోరా" అని పోలీసు ఇనస్పెక్టరును హెచ్చరించిన వీరుడు.

కామ్రేడ్ మాలెంపాటి బాలభాస్కరరావు

1938లో కృష్ణాజిల్లా ఇల్లపల్లి హైస్కూల్లో చదువుతున్నప్పుడే జాతీయోద్యమంపైపు భాస్కరరావు ఆకర్షించబడ్డాడు చల్లపల్లిలో సాగిన విద్యార్థి ఉద్యమాలన్నిటిలో ముందు నిలిచాడు. క్రమంగా కమ్యూనిస్టు ఉద్యమం వేపు మొగ్గి సభ్యత్వం తీసుకున్నారు

దివిక రైతు కుటుంబంలో పుట్టిన బాలభాస్కరరావు తన అస్తిహక్కులను పార్టీకీ, ప్రజా ఉద్యమాలకూ త్యాగం చేశారు. 1941 నుండి వీరోచితంగా సాగిన ఆంక్షల పోరాటంలో పేదలకు అండగా నిలిచారు. అదే కాలంలో జరిగిన గడ్డి పోరాటానికి నాయకత్వం వహించాడు పీడిత ప్రజల తరలో పాలుకి పిలిగాని ఇది భూస్వాములకు కన్నెర్రయింది.

1948 - 51 సంవత్సరాల్లో కమ్యూనిస్టుపార్టీపై దాడుల నిర్బంధకాండ సాగినపుడు ఆయన రహస్య జీవితం గడిపాడు. ఒకసారి ఆయన దెసపై పోలీసులు కాల్పులు జరిపారు భాస్కరరావు చనిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించుకుంది.

పార్టీ ఆదేశాల మేరకు లోయలో వి తిలగుకార్మికులలో ఆయన కొంతకాలం పని చేశాడు రహస్య కాలంలో ఆయనపై ప్రభుత్వం పన్నే కేసులు పెట్టింది

అజ్ఞాత జీవితం నుండి బయటికి వచ్చాక దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యుడుగా, కౌంటర్కా అర్గనైజరుగా పని చేశారు మంచి నిర్మాణదక్షుడిగా, వక్తగా రాణించారు. తల్లా కమ్యూనిస్టు సమితి సభ్యుడిగా అదే కాలంలో పని చేశారు పార్టీ చీలినపుడు కమ్యూనిస్టుపార్టీలోనే ఉన్నారు 196 లో దివి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా ఎన్నికయ్యారు చెరుకు ఉత్పత్తిదార్ల సమస్యలపై ఎంతో కృషి చేశారు ప్రదేశ్ చెరుకు ఉత్పత్తిదార్ల సంఘంలో ముఖ్యమైన పదవులు నిర్వహించారు 1968 లో ప్రదేశ్ సమితికి ఎన్నికయ్యారు. 1971 లో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శిగా ఎన్నికయ్యారు

1973 సెప్టెంబరు 9 వ తేదీన నిమ్మగడ్డ నరసుడుడు గ్రామాల మధ్య రోడ్డుపై పొంచి వున్న దుండగులు హత్య చేశారు

కామ్రేడ్ చలసాని వెంకటరత్నం



1942లో పదేళ్ళ వయసులోనే బాల సంఘంలో చేరిన చలసాని వెంకటరత్నం 194 లో అఖిలభారత రైతు మహాసభ (విజయవాడ వలంటీర్‌గా పనిచేశారు.

విద్యార్థి యువజనోద్యమాల్లోతురుగ్గా పనిచేస్తూ 948 సం||ంలో కాలంలో 18 ఏళ్ళయినానిండని చలసాని మూడు నెలల సంవత్సరాలపాటు కడిలారు, రాజమండ్రి రాయవెల్లూరుల్లో జైలు శిక్ష అనుభవించారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు వందలాది యువకులను సమీకరించి పోరాడారు 1952 నుండి 1957 వరకు రాష్ట్ర యువజన సంఘ కార్యదర్శిగా, కోశాధికారిగా, ఉపాధ్యక్షుడిగా అనేక బాధ్యతలు నిర్వహించారు, 1962 నుండి పట్టణ కమ్యూనిస్టు కమిటీలోనూ కార్యవర్గంలోనూ ఉన్నారు. 1968-68 లో రెండు సార్లు మునిసిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు.

1966 లో గోవా విమోచన సత్యాగ్రహాన

వెనుకబడిన ప్రాంతంగా రాపూరుతాలూకా గుర్తింపు

తాలూకా వ్యవసాయ కార్మిక సదస్సు విజ్ఞప్తి

పైడాపురం, డిసెంబరు 22

రాపూరు తాలూకాను వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి ఈ తాలూకాని వృద్ధికి రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు నిధులనేవ్యయాలు తీసుకోవాలని ఈనెల 14 న నెల్లూరు జిల్లా, రాపూరు తాలూకా పైడాపురం గ్రామంలో జరిగిన తాలూకా వ్యవసాయ కార్మికసంఘ సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

శ్రీ జక్కుంట ఆదిశేషయ్య మాట్లాడుతూ రాపూరు తాలూకాలో వేలాది ఎకరాల పాడు భూములు మైకా పొలంలోపల క్రింద ఉన్నది కావున దీనిని వ్యవసాయ కార్మికులకు పట్టాలివ్వవలసినదిగా అధికారులను కోరాలి.

జిల్లా వ్యవసాయకార్మికసంఘ కార్యదర్శి శ్రీ ముత్యాల చిదంబరం మాట్లాడుతూ 20 అంశాల కార్యక్రమంయొక్క ప్రాముఖ్యతను గురించివివరించుచూ దీనిని అమలుజరిపించుకొనుట కొరకు హరిజన, గిరిజన, వ్యవసాయ కార్మికులంతా సంఘటిత శక్తితో కృషి చేయాలని, విధిని ఏర్పరించే శాసనశక్తులను ఓడించాలని కోరారు.

ఈ సదస్సులో వివిధ గ్రామాలనుండి 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

సదస్సులో శ్రీయుతులు బి కృష్ణమూర్తి గుప్తేశ్వరావు పి. వెంకయ్య, ఎ. రామకృష్ణయ్య గుడిపాటి తాలూకా వ్యవసాయ కార్మికుల సమస్యలపై ప్రసంగించారు.

వెంకటగిరి విమోచనవర్గ జానపదకళాకారుడు శ్రీ ఒరవెల్లి వెంకటయ్య సుబ్బయ్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులంతా రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా 20 అంశాల కార్యక్రమాన్ని అమలుజరిపి వెంకుకొనుటకై ఐక్యం కావాలన్నారు.

సదస్సులో ప్రధాని ప్రకటించిన 20 అంశాల కార్యక్రమాని కి పూర్తి మద్దతు నిచ్చారు. రాపూరు తాలూకాలో చెట్లులేని పొరిమ్టు భూములను, పాడుబడిన అధికం నుండి లోతైంచి భూములేని పేదలకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

దళిత రైతులు అక్రమించిన బంజరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని వ్యవసాయ కార్మికులకు పట్టాల నివ్వాలని, పైడాపురం చెరువు కండెను పూడ్చివేసి నీటి వసతిని కలిగించాలని తాలూకాలో ఉన్న హరిజన, గిరిజనులకు కాలనీలు ఏర్పాటు చేయాలని ఈ కాలనీల క్రింద యాభై లేక వంద ఎకరాల స్థలాన్ని ఏర్పర్చి వీటిలో మంచి నీళ్ళబావులు పెండ్లకు రాష్ట్ర ప్రభుత్వం నీటి వసతులు, ఆర్థిక వసతులను కలిగించాలని, రాపూరు తాలూకాలో మైకా మైన్స్ క్రింద సమోదు కావడిన బంజరును ప్రభుత్వంవారు పరిశీలించి పదరు భూమిలో కోత మినహాయించి పట్టాలివ్వాలని, రాపూరు తాలూకాలో గిరిజనస్థోస్సుల ఫిర్యాదులవారి ఏర్పాటుచేసి తక్కువ ధరలకు అహార వస్తువులను సరఫరా చేయాలని తాలూకా వ్యవసాయ కార్మికసంఘ సదస్సులో తీర్మానించారు

నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా శ్రీ జక్కుంట ఆదిశేషయ్యను, ఉపాధ్యక్షులుగా శ్రీ పేక్ మీరాసాహెబ్‌ను కార్యదర్శిగా శ్రీ చిదంబరం శంకరయ్యను, సహాయ కార్యదర్శులుగా శ్రీ యం గుర్నాథ్‌రావును మరో 7 గురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

సమావేశానంతరం గ్రామంలో పెద్ద ఊరేగింపు జరిగింది

అనంతరం జరిగిన బహిరంగసభకు శ్రీ జక్కుంట ఆదిశేషయ్య అధ్యక్షత వహించారు.

సభలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ పి. సి. సుబ్బయ్య ముత్యాల చిదంబరం, తాలూకాకార్యదర్శి శ్రీ వెంకటసుబ్బయ్య మాట్లాడారు

గ్రామ యువకుడు నాట్యమండలివారు "అల్లూరి సీతారామరాజు" నాటకం ప్రదర్శించారు

నెల్లూరులో అనితా థియేటర్‌కు ప్రారంభోత్సవం

నెల్లూరు, డిసెంబరు 16

నెల్లూరు పట్టణంలో నూతనంగా నిర్మించిన అనితా థియేటర్ ఈనెల 14 వ తేదీన శ్రీ భోగినేని దాసు ప్రారంభోత్సవం చేశారు. పురోగతి ప్రభ వెండి తెరను ఆవిష్కరించారు. శ్రీ టి శివరామకృష్ణయ్య ప్రొజెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా కలెక్టరు శ్రీ వి. అప్పారావు అధ్యక్షత వహించారు.

ముఖ్యఅతిథులుగా నెల్లూరులో రెండ్యూ అధికారి శ్రీ జనార్దనరావు, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు హోదాయ్యాను. జిల్లా కలెక్టరు శ్రీ శోభనాద్రి పురోగతి ప్రభ, ఇంజనీరు శ్రీ శేషగిరిరావును, ఆడిషనల్ శ్రీ యం ఆర్. రామచంద్రకు పెషేంబోలు అంగీకారం.

మరి పలువురు మెంబరు సభ్యులు శ్రీ ఆర్ యిపి రెడ్డి అంధుపుర స్వాగతం పలికారు.

శ్రీ కె సి రావు వందన సమర్పణతో సభ ముగిసింది.

నెల్లూరులో మిగిలిన థియేటర్స్ అనోసియేషన్ తరపున శ్రీ భోగినేని దాసు ఇయ ప్రతిభ గౌరవార్థం స్థానిక ఎన్కౌంటెంట్ పంది ఆఫీసులో జరిగిన విందులో సమావేశంలో శ్రీ భోగినేని దాసు ప్రసంగించారు.

శ్రీ డి. సన్నయ్య అతిథులను స్వాగతం పలికారు. సమావేశంలో శ్రీమతి యం. ఖాన్. కె మోహినుద్దీన్, శ్రీ టి. శ్రీనివాసన్ ప్రసంగించారు

శ్రీ పలిందగ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

నెల్లూరునగారా, సినీనగారాల డిక్లరేషన్ రద్దు

నెల్లూరు పట్టణంలోని అరుణజ్యోతి థియేటర్‌లో శ్రీ టి రామణయ్య, శ్రీ టి అలిమణ్యాల సంపాదకత్వం క్రింద నడుపుతున్న "నెల్లూరు నగారా", "సినీ నగారా" అనే గ్రామ ఎత్రికలకు స్వస్తి పలికి డిక్లరేషన్‌ను రద్దుచేసింది.

బెదిరింపులూ డబ్బులు వసూలు చేస్తున్నారని, గ్రామస్థులు ఉత్తరాలు వ్రాస్తున్నారని నెల్లూరు పత్రికలపై రామణయ్య అభిమణ్యాలపై కేసులు పెట్టబడినాయి రామణయ్య అరెస్టు చేయబడి జుడిషియల్ కస్టడీలో వున్నారు అభిమణ్య ఎక్కడో వున్నారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి రు. 125/- లు సమర్పణ

కర్నూలు, డిసెంబరు 12

గుడ్డోబాయి గ్రామ వ్యవసాయ కూలీలు 60 మందికలసి వరికోత కోసి వచ్చిన రు 120.00 లు కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు

సత్తుపల్లిలో పయోజన విద్యా కేంద్రం

సత్తుపల్లి, డిసెంబరు 13

ఖమ్మంజిల్లా సత్తుపల్లి గ్రామంలో నాన్-స్కూల్ వయోజన విద్యా కేంద్రం 40 మంది విద్యార్థులతో ప్రారంభమైంది

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె యస్. ప్రకాశరావు అధ్యక్షత వహించగా, శ్రీయుతులు పేక్ అబ్దుల్లా, టి రామయ్య పాల్గొని సంబంధాలకు అధికారి ఇతర పెద్దలు ఈ నూతన ప్రయోగమువలన కలుగు లాభాలను వివరించారు ఉపాధ్యాయులు శ్రీ హనీఫ్ వందన సమర్పణ చేశారు.

మధుపల్లి యువకుల ఆదర్శం

మదిర, డిసెంబరు 15

మదిర తాలూకా మధుపల్లి గ్రామ యువకులు శ్రీ మల్లెల సత్యనారాయణ నాయకత్వాన గ్రామ ప్రాథమిక పాఠశాలకు అదనముగా వందమంది విద్యార్థులు కూర్చొనుటకై బీలుండే షెడ్డును నిర్మించారు.

ప్రాథమిక పాఠశాలకున్న భవనము చాలనందున యీ అదనపు షెడ్డును నిర్మించవలసివచ్చినది. దీనికి చుట్టూ ప్రహరీ కూడా శ్రమదానంతో నిర్మించబడినది యువకులు ఉత్సాహంగా వున్నారు.

మదిర సమితి అధ్యక్షులు శ్రీ బసవరాజు మధుసూదనరావు ఈ షెడ్డుకు ప్రారంభోత్సవము జరిపారు బి డి ఓ. శ్రీ అరిఎల్ పాండురావు యీ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వై. నారాయణరెడ్డి స్వాగతం ఎలికారు. శ్రీ వై. శేషిరెడ్డి వందన సమర్పణ గావించారు.

అఖిలభారత పశు, కోళ్ళ ప్రదర్శన

అఖిలభారత పశువులు, కోళ్ళ ప్రదర్శన మద్రాసులో యం. యల్. ఎ హాస్టల్‌కు దూరంగానున్న గవర్నమెంటు స్టేటు గ్రౌండ్సులో 1976 జనవరి 18 నుండి 20 వరకు జరుగుతుంది

ఈ ప్రదర్శనలో రైతులు తమపేరుమీద పశువులను, కోళ్ళను ప్రదర్శించి ఉత్తమ మయినటువంటివిగా నిర్ణయింపబడిన వాటికి బహుమతులు పొందాలని ఎక్కువాభివృద్ధి డైరెక్టరు కోరుతున్నారు

కూనవరంలో విద్యార్థి, బాలసంఘాల సదస్సు

కూనవరం, డిసెంబరు 1

కూనవరం గ్రామంలో ఇటీవల విద్యార్థి, బాలసంఘాల సదస్సు జరిగింది.

సదస్సుకు అధ్యక్షవర్గంగా పి. ఉదయకుమార్, వి కుముదారాణి, యం. విజయ మోహనులు వ్యవహరించారు

యువజనసంఘ కార్యదర్శి శ్రీ టి బి వాదారి, ఎ సిద్ధి వెంకటేశ్వర్లు, శ్రీ వై. శ్రీనివాసరావు జి. సుబ్రమణ్యేశ్వరి విద్యార్థులు, బాలల తర్ఫున వ్యాఖ్యాన వివరిస్తూ ప్రసంగించారు.

విద్యార్థి ఫెడరేషన్ నూతన కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ వి పార్థసారథి, ప్రధాన కార్యదర్శి శ్రీ యం విజయమోహన్, ఉపాధ్యక్షులు శ్రీ కె బాబూరావు, మరి 11 మంది కార్యవర్గ సభ్యులు బాలసంఘానికి అధ్యక్షులుగా శ్రీ యం. ఆశోక్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. ఉదయకుమారి, మరో 11 మందిల కమిటీని ఎన్నుకొన్నారు.

బంగోలులో పి. జి. సెంటరును నెలకొల్పాలి

పట్టణ యువ మహిళా సమాఖ్య తీర్మానం

బంగోలు, డిసెంబరు 16

బంగోలు పట్టణ యువమహిళా సమాఖ్య సమావేశం ఈనెల 8 వ తేదీ స్థానిక కాగితాల్ ట్యుటోరియల్ కాలేజీలో కె సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది

పట్టణ యస్. యఫ్. ఉపాధ్యక్షురాలు కుమారి పద్మ అరుణ సమావేశంలో ఉన్న న్యాయకులను ఎరుపెరుపు చేశారు.

సమావేశంలో రాష్ట్ర యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ బి స్థానిసి బాబు మాట్లాడుతూ పెట్టబడిదారి దేశంలో శ్రీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు

జిల్లా మహిళా నాయకురాలు శ్రీమతి వల్లూరి వరలక్ష్మి, పట్టణ యస్. యఫ్ కార్యదర్శి శ్రీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపట్ల చూపుతున్న వివక్షతను గురించి వివరించారు

తాలూకా యువమహిళా నాయకురాలు కుమారి నెలూరి అరుణ మనదేశంలో శ్రీలకు అక్షరాస్యతను కల్పించటానికి యువ మహిళలు ముందుకు రావాలని, అందుకు ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పాటు నివ్వాలని పదవ తరగతి యువతులకు సాంఘిక భద్రత కల్పించాలని కోరారు.

కుమారి పి. సరోజన ప్రతిపాదించిన తీర్మానాలను జిల్లా కేంద్రమైన ఒంగోలులో పి జి. సెంటరు నెర్పర్చాలని, కళాశాల విద్యార్థినులకు ప్రత్యేక హాస్టలీ నెలకొల్పాలని, బోషరీ పెర్ఫేరీ స్కూలరిపివ్వ పెంచాలని సమావేశంలో అభిప్రాయపడారు

ఎడ్లగ యువ మహిళా సమాఖ్య మారిన కమిటీకి నల్లూరి అరుణ, కె సామ్రాజ్యం కె అరుణ, పి సరోజిన, పద్మ, యస్. అరుణ అంజమ్మ, విజయమ్మ, పార్వతి, చిన్నీ, యస్. సత్యవతి, ఉమ, యస్. రేణుకలను ఎన్నుకొన్నారు.

కుమారి పి చిన్నీ వందనసమర్పణతో సమావేశం ముగిసింది.

కక్కబూనిన భూస్వాముల నుండి హరిజనుల రక్షణ

పెద్దాపురం తాలూకా గ్రామంలో

పెద్దాపురం, డిసెంబరు 14

పెద్దాపురం తాలూకా శింగంపాలెంలో హరిజనులు తాము యిళ్ళు వేసుకున్న స్థలాలను వదులుకోలేదనె కక్షతో భూస్వాములు చేస్తున్న దాడులపై గతనెల 27న తహశీల్దారు విచారణకు వెళ్ళారు

కొడుపు వెంకన్నదొర బుద్దరాజు వెంకటరాజు తదితరు భూస్వాములు హరిజనులకు చెందిన 16 మేకలను గడ్డంతుచేసి పెద్దాపురం తాశీల్దారు శ్రీ బి. రామ్మూర్తినాయుడు కలుగజేసుకని పోలీసులనుంచి గొంతెల్లో దాచబడిన మేకలను హరిజనులకు అప్పగించారు

గంపల అప్పల స్వామి అనే హరిజనుడు లోద కొట్టించుకొని, బెల్లం అడించుకొనుటకు భూస్వాములు అడంకప్పుగా సమాధాన. 500 నిష్టం జరిగినట్లు గత నెల 25 న జిల్లా కలెక్టరుకు, పెద్దాపురం ఆర్. డి. ఓ తహశీల్దారుకు టెలిగ్రామ్‌ద్వారా తహశీల్దారు 27 న గ్రామం వెళ్ళారు.

జిగ్గయ్యపేట పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం

జగ్గయ్యపేట, డిసెంబరు 20

జగ్గయ్యపేటలో పట్టణ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం ఈనెల ఎడవ తేదీన శ్రీ చిలకా పెదవెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది

తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ వేమూరి నరేంద్రకుమార్ జాతీయ, అంతర్జాతీయ పరిస్థితిపై రిపోర్టు నిచ్చారు

అనంతరం శ్రీ షేక్ అమీర్ కార్యదర్శిగా, శ్రీయుతులు వి. ఆర్. మోహనరావు, ఎ వెంకటాద్రిలు సహాయ కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

నూతన కార్యవర్గ సభ్యులుగా అరుగురు ఎన్నికైనారు.

ఇంకా ముగ్గురిని కోఆప్ట్ చేసుకొనడానికి కార్యవర్గానికి అధికారంఇస్తూ తీర్మానించబడింది

మంటాడ గ్రామ మున్సిఫ్ నియామకం ధృవీకరణ

మంటాడ, డిసెంబర్ 20

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకామంటాడ గ్రామానికి పంచాయితీ మున్సిఫుగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇటీవల స్థానిక ప్రముఖులు శ్రీ కతాల వెంకటకృష్ణారావును నియమించినది.

కడచిన మార్చి 17 వ తేదీన మూడేండు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ కళాగంగా ధూళిపాళ్ళ వెంకటకృష్ణారావును మంటాడ గ్రామ పంచాయితీ మున్సిఫుగా నియమిస్తూ ఉత్తర్వులు చేయగా ఎన్నికలో 29 వ తేదీన ప్రత్యర్థులు ఆ నియామకాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో రిట్ దరఖాస్తును దాఖలు చేశారు.

ఇందుపై జస్టిస్ చిన్నపరెడ్డి ఇరువురి వాదనలను విచారించి శ్రీ కృష్ణారావు నియామకం చెల్లదని ధృవపరుస్తూ అక్టోబరు 20 వ తేదీన తీర్పు చెప్పారు.

కార్బైడ్ మూసల దిగుమతి నిర్ణయం పట్ల ఆందోళన

రాజమండ్రి, డిసెంబరు 22

"నికరాన్ కార్బైడ్ మూసలు 200నుండి 100 పైగా తగ్గించి నిలిపివేసి డి దిగుమతి చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించడంవల్ల యాక్కడి మూసల ఉత్పత్తి దాదాపు" సమావేశం ఆదోళన వ్యక్తం చేసింది.

ఈదర్యవల్ల ముఖ్యంగా రాజమండ్రిలో కృష్ణనికరీ ఎర్రిశమలు తీవ్రసమస్యకి గురయాయని, ప్రభుత్వం చిన్నతరహా పరిశ్రమలు ప్రోత్సహిస్తున్న ఈ తరుణంలో కృష్ణనికరీ పరిశ్రమలు మూతబడడం, అనేక మంది నిరుద్యోగులకావడం సంభవిస్తుంది కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని పునరాలోచనచేసి మూసల పరిశ్రమకు తగిన ప్రోత్సాహం ఇవ్వాలని సమావేశంకోరింది

అఖిలిండియా గ్రాఫైట్ ప్రోడక్ట్స్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీ బాలకృష్ణ సమావేశానికి అధ్యక్షత వహించారు.

భువనగిరిలో విద్యాసదస్సు

భువనగిరి, డిసెంబరు 22

భువనగిరిపట్టణంలోని సింహపురింగ్ వ్యాయామశాలలో ఈనెల 13 వ తేదీన సామాజిక అవసరాలకు విద్యా- "విద్యావిధానంలో మార్పులు" అనే అంశ పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ పి. విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యా విధానంలోమార్పు రావాలని శాస్త్రీయ విద్యా విధానం ఏర్పడేటట్లుగాలనికోరుతూ, ప్రస్తుత విద్యావిధానం నిరుద్యోగులను తయారు చేయటాని కిదోహదపడుతున్నదన్నారు.

శ్రీ పి లక్ష్మీనారాయణ ప్రస్తుతం మారేటంలో కొనసాగుతున్న విద్య గమ్యాన్ని తయారుచేస్తుందని, ఈ విద్యా విధానంలో మార్పులు రావాలంటే కెజి.టి విద్యావిధానం ప్రవేశపెట్టాలని కోరారు

యువజనసమాఖ్య నాయకుడు శ్రీ బి రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న విద్యాక్రమ మార్పు చేయాలని కోరారు అభివృద్ధి చెందుతున్న పైన్సు జ్ఞానం గురించి పాఠ్య పుస్తకాలలో చేర్చ బోధించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

విద్యా విధానంలో మార్పులు చేయాలని 1948లో డాక్టర్ రాధాకృష్ణ కమిషన్ 1964లో డాక్టర్ కొఠారి కమిషన్ తమ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినా ఇంతవరకు అమలు జరపలేదని వీటిని సత్వరమే అమలు జరపాలని కోరారు.

సోషలిస్టు దిశకు నడవినంచుటకు ఉపకరించు "మార్క్స్" యొక్క అదనపు విలువ సిద్ధాంతాన్ని అధ్యయనం చేయవలసిన అవసరం నేడు ఎంతైనా ఉంది. ఇలాంటి సిద్ధాంతాన్ని అమలు జరిపించుట కొరకు మనమంతా కృషి చేయాలన్నారు.

ఈ సదస్సులో 7 గురు బి.కామ్ విద్యార్థులు ఉపన్యసించారు

శ్రీ ఎ. రామలయ్య వందనసమర్పణతో సదస్సు ముగిసి ది.

పెదపాడు పంచాయతీ సమితి బడ్జెట్ ఆమోదం

పెదపాడు, డిసెంబర్ 21

పెదపాడు పంచాయితీ సమితి సమావేశం ఇటీవల శ్రీ గారపాటి చిన కనకయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో 1975.76 సవరించిన బడ్జెట్‌ను 1976 - 77 బడ్జెట్‌ను ఆమోదించారు హరిజన, వెనుకబడినవర్గాల సంక్షేమానికి 1 లక్ష 60 వేల రూపాయిలు మంజూరు చేశారు.

ప్రభుత్వ ట్రెజరీ ఉద్యోగుల మోసం

ఏలూరు, డిసెంబరు 21

ఏలూరు పట్టణ పబ్లిక్ ట్రెజరీ హెడ్ గుమస్తా శ్రీ మహమ్మదీ అలీ, హెడ్ క్లర్కు శ్రీ సేరి. షరఫులుసాహెబ్ శ్రీ త్రయంబకరావులు చేసిన మోసం బయటపడటంతో వారిని సస్పెండ్ చేశారు.

మూడు సంవత్సరాల క్రితం వీరు, చనిపోయిన రైల్వే ఉద్యోగి శ్రీ కె సుందరం యొక్క పెన్షన్ కాగితాలనుపోర్జరీద్వారా జిల్లాలో వున్నట్లు బట్టలు సృష్టించి సుమారు మూడు వేల రూపాయలు స్వాహా చేశారు.

నిజామాబాద్‌జిల్లా కబాడీ అసోసియేషన్ సంఘ ఎన్నికలు

విజాబాదాద్, డిసెంబరు 21

నిజామాబాద్ జిల్లా కబడీ అసోసియేషన్ సమావేశం ఇటీవల జరిగింది.

సమావేశంలో నూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా, శ్రీ అక్బర్ మొహియుద్దీన్ అన్సారీ. ఉపాధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మీ మనోహర్‌రావును, కార్యదర్శిగా శ్రీ ఎ వి కృష్ణారావును, సహాయ కార్యదర్శులుగా శ్రీ డి. బాలయ్యను, శ్రీ మాధవరావు గౌరవను కోశాధికారిగా శ్రీ బాలప్రసాదును మరో 6 గురు సభ్యులను ఎన్నుకొన్నారు.

రు. 25 వేల పార్టీనిధి వసూలుకు నిజామాబాద్‌జిల్లాసమితి నిర్ణయం

నిజామాబాద్, డిసెంబరు 20

భారత కమ్యూనిస్టుపార్టీ 60 వ వార్షికోత్సవాల సందర్భంగా రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు శ్రీ మహేంద్ర ఈనెల 28 29 తేదీలలో నిజామాబాద్‌జిల్లాలో పర్యటిస్తున్నారు.

జిల్లా పార్టీ నిధికోసం రు 25 000 లు వసూలు చేయటానికి, పార్టీ వ్యతికలు పెరాలాంధ్ర, న్యూఎజ్ పాయిన్, కొత్త బాట రైతులోకం, పురిలిదండు, కమ్యూనిజంకు తుదాపార్టీలను చేర్చుటకు కార్యక్రమం చురుకుగా జరుగుతుందని జిల్లా కార్యదర్శి శ్రీ డి గోవిందరెడ్డి తెలియజేశారు.

వర్షోత్సవాల సందర్భంగా ఈనెల 21వ తేదీన కామారెడ్డిజిల్లాకా, దోమకొండ గ్రామంలో బహిరంగసభ జరుగుతుంది

ఫిల్లలమర్రిలో కొత్తశాఖ

పిల్లలమర్రి గ్రామంలో 20 మంది సభ్యులతో కొత్తపార్టీశాఖ ఏర్పాటు చేయబడింది గ్రామ హరిజనవాడిలోను వివిధ సెక్షన్లలోనూ రైతు సంఘం, పార్టీ జండాలను ఎగురవేశారు

అనంతరం 250 మందితో జరిగిన గ్రామ రైతు సంఘ సమావేశంలో శ్రీ వై. చెంచయ్య, శ్రీ పేక్ బుడే ప్రసంగించారు.

గ్రామ సంఘ అధ్యక్షులుగా యస్. రామయ్య, కార్యదర్శిగా యస్ వెంకటేశ్వరు ఎన్నికయ్యారు

రు.8 వేల నిధివసూలుకు రాజోలు తాలూకావార్టి నిర్ణయం

వర్షోత్సవాల సందర్భంగా మార్చి గోదావరిజిల్లా రాజోలు తాలూకాలో రు. 8 వేల నిధి వసూలు చేయాలని తాలూకా కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది. సమితి సమావేశం మల్కిపురంలో శ్రీ చెన్నాకుల తుంగారావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపతి వెంకట నరసయ్య రాజకీయ నివేదిక యిచ్చారు. 23 వ తేదీన ప్రదర్శన, బహిరంగసభ జరపాలని నిర్ణయించారు.

వ్యవసాయ కార్మిక సంఘానికి రు 4 వేల నిధి వసూలు చేయాలని 900 పార్టీ సభ్యత్వం చేర్చాలని నిర్ణయించారు.

రామాపురంలంక గ్రామంలో 25 రైతు కుటుంబాలను చేర్చించారు తాలూకా రైతుసంఘ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ శ్రీ బొడుసు వెంకట బ్రహ్మానందం నాయకత్వాన చందాలు చేర్చుచుండారు.

ఇంకొల్లులో 13 చందాలు

చీరాల తాలూకా ఇంకొల్లులో ఈ నెల 16 వ తేదీన "పరాలాంధ్ర" ఎత్రికకు అదనంగా 13 చందాలు చేర్చిందారు. శ్రీయుతులు గోపాల్, సాంబయ్య, బత్తిన సుబ్బారావు, ప్రకాశంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెరవల్లి శ్రీరాములు దగ్గరగా ఏర్పడి యీచందాలను చెర్పించారు.

పర్చూరులో 12 చందాలు

చీరాల తాలూకా పర్చూరులో శ్రీయుతులు చెరువు నాగభూషణం, తుంకివెంకటేశ్వర్లు, పి. శ్రీరాములు దగ్గరగా ఏర్పడి "పరాలాంధ్రకు" అదనంగా 12 చందాలు చేర్చిందారు.

చీరాలలో మరో 15 చందాలు

చీరాలలో శ్రీయుతులు కోట రాములు, బి. అబ్రహాం, కన్నంరెడ్డి లక్ష్మయ్యల దగ్గరగా ఏర్పడి మరో 15 పరాలాంధ్ర చందాలను చేర్చించారు.

ఘనపురంలో స్వర్ణోత్సవాలు

ఘనపురం, డిసెంబర్ 21

భారత కమ్యూనిస్టుపార్టీ 60 వ వార్షికోత్సవాల సందర్భంగా ఘనపురంలో 60 వైకిళ్ళతో ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శనను జిల్లా కమ్యూనిస్టుసమితి జాయింట్ సెక్రటరీ శ్రీ పింకిలాపయ్య ప్రారంభించారు

సైకిళ్ళర్యాలీకి శ్రీ రాజమల్లి డిప్ సెక్రటరీ శ్రీ భగవంతాబ్లాల్ వ్యవసాయకార్మిక పి. పు నాయకుడు నాయకత్వం వహించారు

నెల్లూరులో

భారత కమ్యూనిస్టుపార్టీ 60 వ వార్షికోత్సవాల సందర్భంగా నెల్లూరు జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యం. రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఎగురవేశారు

అనంతరం మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం, నడిచిన పోరాటాలగురించి వివరించారు.

యువజన, విద్యార్థి, హోటల్ వర్కర్స్ హాజరైనారు.

పొలాలనిర్మాణంగా, కమ్యూనిస్టుపార్టీ పుండాబాద్, 20 అంశాలకార్యక్రమం అమలు జరపాలని బిగ్గరగా నినాదాలిచ్చారు.

ఈ సందర్భంగా శ్రీ వి. వి చలం, శ్రీ వి. అనంతరామయ్య ప్రసంగించారు.

ఈ సందర్భంగా హోటల్ వర్కర్స్ యూనియన్ తరపున యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ వి అనంతరామయ్య ఎర్రజెండా ఎగురవేశారు

శ్రీ కృష్ణమూర్తి మాట్లాడుతూ హోటల్ వర్కర్స్‌కి ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల అమలు గురించి వివరించారు

పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి యువజన, విద్యార్థి నాయకులు, హోటల్ వర్కర్స్‌తో సహా ఈ ఉత్సవానికి హాజరైనారు.

కనిగిరి సమితి అధ్యక్షుని అక్రమాలు

తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యవర్గం ఖండన

కనిగిరి, డిసెంబరు 22

కనిగిరి సమితి అధ్యక్షులు శ్రీ గోళ్ళ తిరుపతి నాయుడు సెప్టెంబరులో అక్రమంగా 20 మంది పాఠశాలకోపాధ్యాయులను బదిలీ చేయించారు

ఈ విషయంపై రిజిస్ట్రర్ ఫెడరేషన్ వారు సమస్యా దృష్టికి తీసుకువెళ్ళి అక్రమ బదిలీలను రద్దు చేయించారు ప్రధానాల పేరుతో వసూలు చేస్తున్న డబ్బునుకూడా అవుచేయించారు. దీనితో రిజిస్ట్రరు ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులైన శ్రీయుతులు కె శ్రీరాములురెడ్డి అయ్యల నిర్వయ్య, మరో ఇద్దరు ఉపాధ్యాయులు సెలవులో ఉన్నారని, దానిని తొలగు చేయకుండా అక్రమంగా ఈనెల 4 వ తేదీన సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేయించారు

ప్రభుత్వ అధికారియైనవిద్యా విస్తరణాధికారి కూడా సమితి అధ్యక్షునికి లొంగి, సెలవులోఉన్న ఉపాధ్యాయులను అక్రమంగా సస్పెండ్ చేసినందుకు కనిగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం తీవ్రంగా ఖండిస్తుంది

ఇలాంటి అక్రమ చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ గర్హించవలసిందిగా, అమాయకులైన ప్రాథమికోపాధ్యాయులకు న్యాయం కలుగజేయవలసిందిగా ప్రభుత్వాధికారులను తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం కోరుతుంది

మంగళగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునికి సన్మానం

మంగళగిరి, డిసెంబరు 19

మంగళగిరి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ వుడిత్ వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ దామర్ల ఉమామహేశ్వరరావును నియమించిన సందర్భంగా గుంటూరుజిల్లా యూరన్ డైయింగ్ వర్కర్స్ అసోసియేషన్ తరపున స్థానిక సి కె. హైస్కూలులో సన్మానసభ జరిగింది.

సన్మానసభలో కిరాణా మర్చంట్స్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్స్, రైస్ మర్చంట్స్ అసోసియేషన్ తరపున పూలమాలలతో సన్మానించారు.

అదనంగా 20 వేల సభ్యత్వం

రాష్ట్ర గీత పనివారలసంఘ కార్యవర్గ నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 20

రాష్ట్ర మహాసభ నిర్ణయానుసారం తాలూకా, జిల్లాల మహాసభలు పి ప్రకారం అనుకునటికి పూర్తిచేయాలిసిందిగా రాష్ట్ర కల్లుగీత పనివారల సంఘ కార్యవర్గ సమావేశం ఆయా కమిటీలకు నిర్జప్తి చేసింది.

ఈ సమావేశం విజయవాడలో దండ్రం నిల్లింగ్సులో సంఘాధ్యక్షులు శ్రీ బి ధర్మభిక్షం అధ్యక్షతన ఈనెల 19 న జరిగింది.

రాష్ట్ర ద్వితీయ మహాసభలను సమీక్షించిన అనంతరం యింతవరకు పంపకం చేయబడిన సభ్యత్వం పూర్తి చేయటంతో పాటు అదనంగా 20 వేల సభ్యత్వం చేర్చుచేందుకు నిర్ణయించి, జనవరి నెలఖరులోగా పూర్తి చేయాలని, దుసుంతోసహా రాష్ట్ర కార్యాలయానికి అందజేయాలని బాధ్యులను యీ సమావేశం కోరింది.

రాష్ట్ర కార్యాలయాన్ని హైదరాబాదు - అమీర్‌పేటలో హౌసింగ్ బోర్డు 13-3 ఆర్.టి. (శ్రీ ధర్మభిక్షం నివాసగృహం)లో నిర్వహించుటకు కార్యవర్గం నిర్ణయించింది

తమిళనాడుపై హైదరాబా

యు.జి.సి. స్కేళ్ళ అమలు పరిశీలనకు కమిటీ

ఖమ్మంలో ముఖ్యమంత్రి ప్రకటన

ఖమ్మం, డిసెంబర్ 21

కళాశాల లెక్చరర్లకు యు. జి. సి. స్కేళ్ళను అమలుజరపడానికి సంబంధించిన పథకాన్ని రూపొందించేందుకు రాష్ట్రంలోని మూడు యూనివర్శిటీల వైస్ చాన్సిలర్లతో ఒక కమిటీని నియమించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు. ప్రకటించారు.

ఈ కమిటీ విషయిక అంశాలు ఈ సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోగలదని ఆయన చెప్పారు.

ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విషయం చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన సభకు విద్యా మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ప్రతిభ ప్రాతిపదికపై మాత్రమే యు. జి. సి. స్కేళ్ళు ఇవ్వబడతాయని మీరు అన్నట్టుగా ఈ స్కేళ్ళు మంజూరు చేయబడవని ఆయన చెప్పారు.

